

## వాంగ్దల్‌గైరాన్ తండా రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

-రూ.1.90 కోట్లతో రహదారి నిర్మాణం

-నాణ్యతలో రాజీ వద్దని అధికారులకు ఆదేశం

2





శుక్రవారం 04 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:14


# ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు కృషి ఫలితం

- మెదక్ నర్సింగ్ కాలేజీకి రెండు ఆధునిక బస్సుల మంజూరు
- ఆరోగ్య రంగంలో మెదక్‌ను ఎవరికీ తీసిపోకుండా అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే రోహిత్ రావు
- సచివాలయంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో ప్రత్యేక సమావేశం
- మెదక్ నర్సింగ్ కాలేజీ అభివృద్ధికి మరిన్ని చర్యలు.. త్వరలో క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభానికి సన్నాహాలు


**మెదక్ (ప్రజాజ్యోతి)**

మెదక్ నియోజకవర్గ ఆరోగ్య రంగం మరియు వైద్య విద్య అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక చొరవతో మెదక్ నర్సింగ్ కాలేజీకి రెండు ఆధునిక బస్సులు మంజూరయ్యాయి.నర్సింగ్ కాలేజీ విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడంతో పాటు కళాశాలలో విద్యా, ప్రాక్టికల్ శిక్షణకు అనుకూలమైన వాతావరణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఈ నిర్ణయం కీలకంగా మారనుంది.

మిగతా 2 లో



# బియ్యం నిల్వల్లో అవకతవకలు



## తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యం అవకతవకల లెక్కలు ఇప్పటికీ తేలడం లేదు

**మెదక్ (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వానికి రైస్ మిల్లర్లు అప్పగించాల్సిన బియ్యం విషయంలో మెదక్ జిల్లాలో భారీ అక్రమాలు జరుగుతున్నాయి అన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి దాన్యం మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి అందించాల్సిన బియ్యం నిల్వలు లెక్కల్లో తేడాలు సిఎంఆర్ (కస్టమర్ మిల్లింగ్ రైస్) బియ్యం అప్పగించడంలో జాప్యము నిల్వలా వ్యత్యాసాల పై అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తుంది కొన్ని మిల్లులో జరిగిన తనిఖీల్లో అనుమానస్పద అంశాలు బయటపడుతున్నాయని ప్రచారం జరుగుతుంది.

మిగతా 2 లో



# వాంగ్దల్‌గైరాన్ తండా రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

మొదటిపేజీ తరువాయి





**నారాయణఖేడ్, సెప్టెంబర్ 3, ప్రజాజ్యోతి:**

వాంగ్దల్‌గైరాన్ తండా రహదారి నిర్మాణ పనులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గురువారం పరిశీలించారు. పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని, ఎక్కడా రాజీ పడకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దశాబ్దాలుగా సరైన రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న వాంగ్దల్‌గైరాన్ తండా ప్రజల సమస్యను పరిష్కరించేందుకు రూ. 1.90 కోట్ల నిధులతో రహదారి నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. రహదారి పూర్తయితే తండావాసుల రవాణా కష్టాలు తొలగిపోతాయని పేర్కొన్నారు.నియోజకవర్గంలోని మారుమూల తండాలు, గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఎన్నో ఏళ్లుగా రహదారి కోసం ఎదురుచూస్తున్న గైరాన్ తండాకు శాశ్వత రహదారి సౌకర్యం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. తండాల సమగ్ర అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొచ్చి మౌలిక వసతులను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు.రహదారి నిర్మాణంతో తమ సమస్య పరిష్కారం కానుండటంతో గైరాన్ తండా ప్రజలు ఎమ్మెల్యే సంజీవరెడ్డికి ఘనస్వాగతం పలికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్తులు, తండావాసులు పాల్గొన్నారు.

---

## ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు కృషి ఫలితం

మొదటిపేజీ తరువాయి



మెదక్ నియోజకవర్గాన్ని ఆరోగ్య రంగంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఈరోజు హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో పాటు రాష్ట్ర ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు.సమావేశంలో మెదక్ ప్రాంతంలోని ఆరోగ్య శాఖకు సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా మెదక్ నర్సింగ్ కాలేజీ అభివృద్ధి, అవసరమైన మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, వైద్య సేవల బలోపేతం, ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చ జరిగినట్లు సమాచారం.మెదక్‌లో ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సమన్వయం చేస్తూ అవసరమైన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వైద్య విద్యకు సంబంధించిన సంస్థలను కూడా బలోపేతం చేయాలనే దిశగా ఆయన కృషి కొనసాగుతోంది.మెదక్ నర్సింగ్ కాలేజీకి రెండు ఆధునిక బస్సుల మంజూరు ఈ ప్రయత్నాల్లో ఒక ముఖ్యమైన ఫలితంగా నిలిచింది. బస్సుల అందుబాటుతో విద్యార్థుల రవాణా సమస్యలు తగ్గడంతో పాటు కాలేజీకి సంబంధించిన విద్యా, ప్రాక్టికల్ కార్యకలాపాలకు మరింత సౌకర్యం కలగనుంది.అదేవిధంగా మెదక్ నర్సింగ్ కాలేజీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలను కొనసాగించనున్నట్లు సమావేశంలో చర్చించారు. విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందేలా మౌలిక వసతులను బలోపేతం చేయడం, అవసరమైన సౌకర్యాలను కల్పించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.మరోవైపు మెదక్ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభంపై కూడా దృష్టి సారించారు. క్రిటికల్ కేర్ సెంటర్‌ను త్వరలో ప్రారంభించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని సమావేశంలో వెల్లడైంది. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే అత్యవసర మరియు తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుంది.మెదక్ నియోజకవర్గాన్ని ఆరోగ్య రంగంలో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు ఏమాత్రం తీసిపోని విధంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వంతో, ఆరోగ్య శాఖ అధికారులతో సమన్వయం చేస్తూ మరిన్ని అభివృద్ధి చర్యలను ముందుకు తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు.ఈ ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో పాటు రాష్ట్ర ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బియ్యం నిల్వల్లో అవకతవకలు

మొదటిపేజీ తరువాయి



ప్రభుత్వ బియ్యం వ్యవహారంలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపడుతున్నట్లు సమాచారం మిల్లులో ఉన్న ధాన్యం,బియ్యం విలువలు రికార్డులు ప్రభుత్వానికి అప్పగించిన సీఎంఆర్ బియ్యం వివరాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది నిల్వలా రికార్డుల మధ్య వ్యత్యాసాలు ఉంటే వాటిపై అధికారులు విచారణ జరిపే అవకాశం ఉంది. అసలు లెక్కలు బయటపడతాయి అన్న ఆందోళనలో కొందరు మిల్లర్లు లో వ్యక్తం అవుతున్నట్లు సమాచారం దీంతో తనిఖీలను నిలిపివేయించేందుకు రైస్ మిల్లర్ నాయకులు తెరవైన ఒక ప్రయత్నాలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి విజిలె న్స్ తనిఖీలను నిలిపివేసేందుకు రైస్ మిల్ యూనియన్ నాయకులు అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులను ప్రశ్నిస్తున్నారన్న ఆరోపణ ఉన్నాయి తమపై కఠిన చర్యలు తీసుకోకుండా అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతున్నారన్న ప్రచారం జరుగుతుంది. అయితే ఈ ఆరోపణలను సంబంధిత అధికారు లు నుండి ఎలాంటి ధ్రువీకరణ వెలువడ లేదు నిజా నిజాలు తేలాలంటే విజిలెన్స్ అధికారులు చేపట్టిన తనిఖీల పూర్తి వివరాలు మిల్లుల రికార్డులు ప్రభుత్వానికి అప్పగించాల్సిన సీఎం ఆర్ బియ్యం పరిమాణం వాస్తవంగా అప్పగించిన బియ్యం వివరాలను బహిర్గతం చేయాల్సిన అవసరం ఉంది రైస్ మిల్లులపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో సంబంధిత అధికారులు పారదర్శకంగా విచారణ చేపట్టి రికార్డులు భౌతిక నిల్వలను సరిపోల్చాలని ప్రజలు కోరుతున్నారు.అక్రమాల నిర్ధారణ అయితే బాధ్యులైన మిల్లర్లు వారికి సహకరించిని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు అదే సమయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న మిల్లర్ల వాదనను కూడా అధికారికంగా నమోదు చేసి ప్రజల ముందు ఉంచాల్సిన బాధ్యత అధికారులపై ఉంది ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేసి కోట్ల రూపాయలు కొట్టేయ డానికి రైస్ మిల్ అసోసియేషన్ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి ప్రభుత్వ క్షేత్రస్థాయిలో విచారణ చేసి అవినీతి అక్రమాల పాల్పడుతున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల వైఫల్యాలపై రెండవ రోజు రైతు సమరభేరి...

**మెదక్ (ప్రజాజ్యోతి)**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో తెలంగాణ రైతాంగానికి చేసిన అన్యాయాలు, ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలను నిరసిస్తూ రెండవ రోజు నిర్వహించిన రైతు సమరభేరి కార్యక్రమంలో భాగంగా...



మెదక్ పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద నిర్వహించిన రైతు సమరభేరి కార్యక్రమంలో కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ శ్రీ శేరి సుభాష్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు తిరుపతి రెడ్డి పాల్గొని రైతుల పక్షాన గళమెత్తారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, రైతు భరోసా విషయంలో జాప్యం చేయడంతో పాటు పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. రైతు రుణమాఫీ అమలులో సమస్యలు, పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందకపోవడం, సాగునీటి సమస్యలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

అలాగే రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, యూరియా అందుబాటులో లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, యూరియా కోసం యాప్‌లలో నమోదు చేసుకున్నా అందుబాటులో లేకపోవడంతో రైతులు గంటల తరబడి







క్యూలైన్లలో నిలబడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

కేసీఆర్  పాలనకు ముందు రైతులు పండించిన పంటలను దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉండేది. కేసీఆర్ పాలనలో రైతుల నుంచి ప్రభుత్వం నేరుగా ధాన్యం కొనుగోలు చేసే వ్యవస్థ బలోపేతమై, రైతులకు అండగా నిలిచింది. రైతులకు మళ్లీ ఆ భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.రైతుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ రైతు సమరభేరి ద్వారా నిలదీసింది. రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసింది.రైతు సమరభేరి కార్యక్రమంలో మాట్లాడిన అనంతరం నిర్వహించిన వంటావార్పు కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలకు టిఆర్ఎస్ నాయకులు  స్వయంగా తన చేతులతో భోజనం వడ్డించి, వారిని ఆప్యాయంగా పలకరించారు.

**రైతుల కోసం పోరాటండ రైతు హక్కుల కోసం సమరభేరి!**

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్, బట్టి జగపతి, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు,మాజీ ఎంపీపీ లు, హవేలీ ఘనాపూర్, మెదక్, పాపన్నపేట్, రామాయంపేట మండలాల పార్టీ అధ్యక్షులు,కౌన్సిలర్లు,సర్పంచులు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

## శుభకార్యంలో పేద కుటుంబానికి మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ ఆర్థిక సాయం

**తూప్రాన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 03:**

చేగుంట మండలంలోని చందాయిపేట గ్రామానికి చెందిన జడ్పీహెచ్ఎస్ పాఠశాల స్కావెంజర్ భీమని లక్ష్మి కుటుంబానికి గ్రామ మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ అండగా నిలిచారు. లక్ష్మి కుమార్తె తేజ వివాహం నిశ్చయం కావడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న వారు, వివాహ ఖర్చుల నిమిత్తం రూ.5 వేల నగదు సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా స్వర్ణలత భాగ్యరాజ్ మాట్లాడుతూ, గ్రామంలో ఎవరికి ఏ అవసరం వచ్చినా తనవంతు సహకారం అందించేందుకు ఎప్పుడూ ముందుంటానని తెలిపారు. గ్రామ ప్రజల సుఖదుఃఖాల్లో భాగస్వామిగా ఉంటూ, తనకు చేతనైన సహాయం అందించడం బాధ్యతగా భావిస్తున్నానన్నారు.తేజ వివాహం సంతోషంగా జరగాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎర్ర బాలమల్లు, మాజీ కో-ఆప్షన్ సభ్యురాలు లావణ్య, ఎర్ర దుర్గయ్య, కుంటెల్లి నరసింహులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కృషితో 6వ వార్డులో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

## - సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మెదక్ (ప్రజా జ్యోతి)

పట్టణంలోని 6వ వార్డులో ఎమ్మెల్యే కృషితో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం మధ్యాహ్నం 2 గంటలకు శ్రీకారం చుట్టారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సీసీ రోడ్డు పనులు చేపట్టడం పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా ఎమ్మెల్యే కృషితో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను ముగ్గురు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తుందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందుగుల గంగాధర్, కౌన్సిలర్ హరిత నర్సింగ్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్, కాంగ్రెస్ నాయకులు సుభాష్ చంద్రబోస్, సంఘ శ్రీకాంత్, మహమ్మద్ మజీద్ పాషా, ఉదయ్ కిరణ్, అంజయ్య, సాయికృష్ణతో పాటు 6వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా సమస్యపై ఖాకీ కదిలింది..

# వెంటనే రంగంలోకి పోలీసులు

## - డీఎస్పీ నరేందర్ గౌడ్ చొరవతో బ్రాహ్మణపల్లి రైల్వే గేట్ వద్ద గుంతలకు మరమ్మతులు

తూప్రాన్ (ప్రజాజ్యోతి)

సెప్టెంబర్ 03:



ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించడంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు.తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లి రైల్వే గేట్ వద్ద రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం డీఎస్పీ దృష్టికి వచ్చింది. సమస్య తీవ్రతను గుర్తించిన ఆయన వెంటనే స్పందించి రహదారి పరిస్థితిని పరిశీలించారు.ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని తూప్రాన్ ఎస్ఐ గంగరాజుకు సూచించారు. డీఎస్పీ ఆదేశాలతో పోలీసులు వెంటనే స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేపట్టారు.దీంతో నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రజలకు కొంతమేర ఇబ్బందులు తొలగాయి. సమస్యను గుర్తించిన వెంటనే అధికారులను అప్రమత్తం చేసి పరిష్కారానికి చొరవ చూపిన డీఎస్పీ నరేందర్ గౌడ్ మరియు ఎస్ఐ గంగరాజు పై స్థానికులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.ప్రజల భద్రతే కాదు.. ప్రజల సౌకర్యం కూడా ముఖ్యం అంటూ,పోలీసింగ్ అంటే కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి అవసరమైన సహాయం అందించడం కూడా ప్రజా సేవలో భాగమేనని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది.



# సోషల్ మీడియాపై పిల్లల రక్షణపై అవగాహన

మెదక్ (ప్రజా జ్యోతి)



మెదక్‌లో 'సార్థక్' ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం పిల్లల రక్షణలో సోషల్ మీడియా వినియోగంపై తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో మెదక్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్లాన్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో, తెలంగాణ ప్రభుత్వ మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ భాగస్వామ్యంతో 'ప్రాజెక్ట్ సార్థక్' కింద ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.సోషల్ మీడియా ద్వారా పిల్లలు ఎదుర్కొనే ప్రమాదాలు, ఆన్‌లైన్ వేధింపులు, సైబర్ మోసాలు తదితర అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు, పిల్లల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించనున్నారు. ఆగస్టుసెప్టెంబర్ 2026లో మెదక్‌లో ఈ సోషల్ మీడియా అవగాహన ప్రచారం కొనసాగుతోంది.పిల్లల రక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి బాల్యవ్యాలు నిర్వహించవద్దని పిల్లలకు తల్లిపాలే శ్రేష్టమని ప్రతి తల్లి పిల్లలకు పాలిచ్చి పెంచాలని ప్రతి తల్లి లేదు లేదన్న గాని రెండేళ్ల వరకు తన కంటి పిల్లలకు పాలు ఇవ్వాలని దాని ద్వారా బ్రెస్ట్ క్యాన్సర్ లాంటి రోగాలు రావని 18 లేదా 21 సంవత్సరాలు నిండినాకనే వివాహం చేయాలని బాల్యవివాహాల నిర్మూలించాలని అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందిస్తున్నారు.



# గురువుగా ఘనత.. ప్రధానోపాధ్యాయుడిగా ప్రతిభ

## - రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా బి. సాంబయ్య
## - వెల్దుర్తి పీఎం శ్రీ పాఠశాలకు రాష్ట్రస్థాయి గౌరవం

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 03:**

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో చూపిన అంకితభావం, పాఠశాల అభివృద్ధి కోసం చేసిన నిరంతర కృషి, బోధనలో కనబరిచిన ప్రతిభకు గుర్తింపుగా వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గణిత ఉపాధ్యాయులు బి. సాంబయ్య రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. గణితాన్ని విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వినూత్న బోధనా పద్ధతులను అనుసరిస్తూ మెరుగైన విద్యా ఫలితాల కోసం సాంబయ్య ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం పాఠశాల విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల ప్రతిభాభివృద్ధి, క్రమశిక్షణ, మౌలిక వసతుల మెరుగుదలతో పాటు ఉపాధ్యాయుల సమన్వయానికి ప్రాధాన్యత ఇచ్చారు. పాఠశాలను కేవలం విద్యాబోధనకే పరిమితం చేయకుండా, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. ఆయన నాయకత్వంలో పాఠశాల సాధిస్తున్న ప్రగతి, విద్యార్థులు అందుకుంటున్న విజయాలు రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందేలా చేశాయి. ఉపాధ్యాయుడిగా బోధనలో ప్రతిభ, ప్రధానోపాధ్యాయుడిగా పరిపాలనా నైపుణ్యం, పాఠశాల అభివృద్ధిపై అచంచలమైన అంకితభావం వెరసి సాంబయ్యకు ఈ ప్రతిష్ఠాత్మక గౌరవాన్ని అందించాయి. సాంబయ్య రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడంపై పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. వెల్దుర్తి పాఠశాల ప్రతిష్ఠను రాష్ట్రస్థాయికి చాటిన సాంబయ్యకు దక్కిన ఈ గౌరవం విద్యా రంగానికి గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.



# మెదక్ ఆర్టీసీ డిపో సిబ్బందికి డిపో మేనేజర్ స్వీట్ల పంపిణీ

**మెదక్ (ప్రజాజ్యోతి)**

రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక రవాణా సేవలను సమర్థవంతంగా నిర్వహించిన మెదక్ డిపో ఉద్యోగులను డిపో మేనేజర్ అభినందించి పండుగ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీ పెరిగినప్పటికీ అందుకు అనుకూలంగా బస్సులను అందుబాటులో ఉంచుతూ సురక్షితమైన సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కల్పించేందుకు అధికారులు సిబ్బంది సమిష్టిగా కృషి చేశారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా సొంత ఊర్లకు బంధువుల ఇళ్లకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది ఈ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని అనుగుణంగా బస్సులను సమర్థవంతంగా నడిపించడంలో మెదక్ డిపోకు చెందిన డ్రైవర్లు కండక్టర్లు మెకానికులు సిబ్బంది ట్రాఫిక్ సిబ్బంది ఇతర ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని ప్రయాణికులకు గమ్యస్థానాలకు చేర్పించారని సిబ్బంది సమన్వయంతో పని చేశారు ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని బస్సుల రాకపోకలను పర్యవేక్షిస్తూ సేవలను కొనసాగించారు. ఈ సందర్భంగా పండగ రవాణా సేవలను విజయవంతం చేయడంలో సహకరించిన ఉద్యోగులందరికీ డిపో మేనేజర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి ఉద్యోగుల సమిష్టి కృషి అంకితభావం వల్లే రాఖీ పౌర్ణమి సందర్భంగా మెదక్ డిపో రవాణా సేవలు విజయవంతంగా కొనసాగాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆఫీసు సూపరిండెంట్ ఎం ఆర్ కె రావు అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ నర్సింలు అసిస్టెంట్ ఇంజనీర్ మెకానిక్ సుగుణాకర్ తదితరులు అధికారులు సిబ్బంది పాల్గొని ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేశారు.



# మాసన్‌పల్లి మండల పరిషత్ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో. బి సురేష్

**కల్హేర్, సెప్టెంబర్ 3: ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలంలోని మాసన్‌పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి (ఎంఈవో) బి. సురేష్ గురువారం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో చదివించడం, రాయించడం వంటి అభ్యసన ప్రక్రియలను నిర్వహించి, వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల అభ్యసనపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గంజాయి గ్యాంగ్‌కు తూప్రాన్ పోలీసుల చెక్.. ఐదుగురు అరెస్ట్

## - తూప్రాన్ సీఐ వెంకటరాజు గౌడ్, ఎస్ఐ గంగరాజు

**తూప్రాన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 03:**



తూప్రాన్ పోలీసుల తనిఖీల్లో గంజాయి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. షబాష్‌పల్లి పరిధిలోని ఓ కంపెనీలో ఉద్యోగం చేసేందుకు ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన ఐదుగురు వ్యక్తులు గంజాయి కేసులో పోలీసులకు పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి సుమారు 100 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల సమాచారం ప్రకారం, యూపీకి చెందిన అలావుద్దీన్, లవకుష్, హన్సాజ్, దినేష్, యస్వామికుమార్ షబాష్‌పల్లి ప్రాంతంలో ఉద్యోగం కోసం వచ్చినట్లు విచారణలో వెల్లడైంది. తనిఖీల సందర్భంగా అలావుద్దీన్, లవకుష్ వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణను కొనసాగించిన పోలీసులు ఈ వ్యవహారంలో సంబంధం ఉన్న మరో ముగ్గురిని కూడా గుర్తించారు. దీంతో మొత్తం ఐదుగురిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడులను తూప్రాన్ సీఐ వెంకటరాజు గౌడ్ పర్యవేక్షించగా, ఎస్ఐలు గంగరాజు, యాదగిరితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. తూప్రాన్ పరిధిలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, వినియోగంపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని సీఐ వెంకటరాజు గౌడ్ హెచ్చరించారు.



# నర్సాపూర్ లో కాళేశ్వరం కాల్వను సందర్శించినా

## - మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

## - ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**నర్సాపూర్ 3సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)**

నర్సాపూర్ మండల్ రెడ్డిపల్లి గ్రామం లో కాళేశ్వరం కాలువను గురువారం నాడు సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వంలో కాళేశ్వరం కాలువ పనులు శరవేగంగా జరిగాయని కానీ 20 శాతం మిగిలి ఉన్న కాళేశ్వరం కాలువ పనులను పూర్తి చేయకుండా ఈ కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం రైతులను దగా చేస్తుందని విమర్శించారు.కాళేశ్వరం కాలువ పనులను పూర్తి చేయడం ద్వారా నర్సాపూర్ నియోజకవర్గం ఆందోల్ నియోజకవర్గం లో లక్ష ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని అన్నారు.అదే కెసిఆర్ ప్రభుత్వంలో ఇదే ప్రాంతంలో హల్దీపై ఎండాకాలంలో మత్తడ్లు దుంకేటట్లు చేసి రైతుల పంట పొలాలకు సాగునీరు అందించారన్నారు. కానీ ఇప్పుడు అదే హల్దీ వాగు వర్షాకాలంలో ఎండి పోయిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో మంజీరా పైన హల్దీ పైన పదుల సంఖ్యలో చెక్ డ్యాములు నిర్మించి రైతు బాంధవుడు అని నిరూపించుకున్నాడు మల్లన్న సాగర్ నుంచి నర్సాపూర్ వైపు వచ్చే కాళేశ్వరం కాలువ టనల్ 18 కిలోమీటర్ల లో 85% 15 నుంచి 16 కిలోమీటర్లు పూర్తయిందన్నారు.ఒక రెండు మూడు కిలోమీటర్లు పనులు పూర్తి చేస్తే రైతులకు నీరు అందుతుందన్నారు.హల్దీ నుంచి ఈ ప్రాంతం గుండా నిజాంసాగర్ వరకు ఆయకట్టు రైతులకు కూడా సాగునీరు వెళ్తుందన్నారు.ఈసందర్భన కార్యక్రమంలో తెలంగాణ కార్మిక విభాగం చైర్మన్ ఉమనగారి దేవేందర్ రెడ్డి మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చెంద్ర గౌడ్ నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్పగారి అశోక్ గౌడ్ ఇతర గ్రామాల ఎంపిటిసిలు సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ ఆదాలత్ పై పోలీసు అధికారులతో న్యాయమూర్తుల ప్రత్యేక సమావేశం

## - సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్

## - కమిటీ చైర్మన్ జి.కవిత దేవి




**జహీరాబాద్, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి న్యూస్)**

సెప్టెంబర్ 12న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను పునస్కరించుకొని స్థానిక కోర్టు ఆవరణలో పోలీసు అధికారులతో సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవిత దేవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మొహమ్మద్ అబ్దుల్ ఖలీల్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బ్లెస్సి సమావేశ మయ్యారు. న్యాయ మూర్తులు మాట్లాడుతూ రాజీమార్గం ద్వారా రాజీ పడదగ్గ కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలని సూచించారు. పోలీసు అధికారులు లోక్ ఆదాలత్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని, లోక్ ఆదాలత్ ద్వారా కలిగే ప్రయోజనా లను తెలియజేయాలని తెలిపారు. లోక్ ఆదాలత్ ద్వారా కేసును రాజీ చేసుకోవడం ద్వారా సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవచ్చని కక్షిదారులకు కోరారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని సూచించారు. లోక్ ఆదాలత్ పై ఏ సమాచారం గురించి తెలుసుకోవాలను కున్న




న్యాయవాదులను గాని, పోలీస్ అధికారు లకు గాని, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను గాని సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, సీఐలు, ఎస్సైలు, కోర్టు కానిస్టేబుళ్ళు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# కంగ్టిలో మైనారిటీ ఫంక్షన్ హాల్‌కు భూమిపూజ

## - ఎస్‌డీఎఫ్ నిధులతో అత్యాధునిక ఫంక్షన్ హాల్ నిర్మాణం

## - ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 3, ప్రజాజ్యోతి:**

కంగ్టి మండల కేంద్రంలో స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ నిధులతో మంజూరైన అత్యాధునిక మైనారిటీ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు గురువారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి మైనారిటీ కుటుంబాలు తమ శుభకార్యాలు తక్కువ ఖర్చుతో గౌరవప్రదంగా నిర్వహించుకునేలా ఫంక్షన్ హాల్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, మైనారిటీలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేకంగా కృషి చేస్తామని పేర్కొన్నారు.నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మండల స్థాయి నాయకులు, మైనారిటీ సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# భీమ్ ఆర్మీ (భారత్ ఏక్తా మిషన్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా సిద్దురావణ్ నియామకం

**జహీరాబాద్, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి న్యూస్)**

భీమ్ ఆర్మీ చీఫ్ ఆజాద్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు చంద్రశేఖర్ ఆజాద్ రావణ్ మరియు జాతీయ అధ్యక్షులు వినయ్ రతన్ సింగ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించి నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ జ్యోతి రావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కాన్షిరామ్ గారి జీవిత విధానమే ఎందరో మహాపురుషుల ఆశయా సాధన కోసం పోరాడే భీమ్ ఆర్మీ (భారత్ ఏక్తా మిషన్) అడుగులు వేస్తుందని సిద్దు రావణ్ అన్నారు. బహుజన రాజ్యాధి కారమే లక్ష్యంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గడ్డ బహుజనుల అడ్డాగా మారుస్తానని రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని నీలి జెండా రాష్ట్రంగా మారుస్తానని ఈ అడుగు తెలంగాణ చరిత్రలో ఒక మహా మైలురాయి కాబోతుందని పెద్దలు నన్ను నమ్మి నాకిచ్చిన ఇంత పెద్ద బాధ్యతను నమ్మకంగా నిలబెడతానని సిద్దు రావణ్ తెలియజేశారు.





बहुजन हिताय — बहुजन सुखाय

भीम आर्मी भारत एकता मिशन

क्रमांक: BA/HQ/14/2026 — दिनांक 03.09.2026

नियुक्ति पत्र / APPOINTMENT LETTER

| क्र. / S.No. | Name & Address | Mobile No. | Designation |
|---|---|---|---|
| 1. | [illegible] | +91 6305493887 | State Convenor (Telangana) |

VINAY RATAN SINGH
National President
Bhim Army Bharat Ekta Mission

# మహిళా సాధికారతే లక్ష్యం

## - హుగ్గెల్లిలో వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ అండ్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం ప్రారంభం

## - పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తకాపు శిరీష సురేందర్ రెడ్డి

## - గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి



**జహీరాబాద్, సెప్టెంబరు 03 (ప్రజా జ్యోతి న్యూస్)**

మహిళలు ఆర్థిక స్వావ లంబన సాధించి స్వశక్తితో ఎదగాలనే లక్ష్యంతో వివేకా నంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ అండ్ సర్వీసెస్ ఆధ్వర్యంలో, కోల్ ఇండియా కంపెనీ వారి ఆర్థిక సహాయంతో హుగ్గెల్లీ గ్రామంలో మహిళా సాధికారత – నైపుణ్యాభి వృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ విమల శ్రీనివాస్‌రెడ్డి చేసిన ప్రత్యేక చొరవ, విజ్ఞప్తి మేరకు ఈ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తకాపు శిరీష సురేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైశిక్షణను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ముఖ్య ఆమె మాట్లాడుతూ గ్రామీణ మహిళలు ఇంటి వద్దే ఉంటూ స్వయం ఉపాధి పొందేందుకు ఇలాంటి సాంకేతిక, వృత్తి విద్యా శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. సామాజిక బాధ్యతతో కోల్ ఇండియా సహకారంతో వివేకానంద ఇన్స్టిట్యూట్ ఈ శిక్షణ అందించడం అభినంద నీయమని కొనియాడారు. మొదటి బ్యాచ్ కింద ఎంపికైన 30 మంది మహిళలకు 60 రోజుల పాటు నిపుణులచే ఉచితంగా కుట్టు శిక్షణ ఇవ్వ నున్నారని, శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఉచితంగా కుట్టు మిషన్లను అందజేస్తారని తెలిపారు. మహిళ లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకో వాలని సూచించారు. గ్రామంలో



ఇలాంటి ఉపయోగకరమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించిన సర్పంచ్ విమల శ్రీనివాస్‌రెడ్డిని, సహకరించిన సంస్థ ప్రతినిధులను గ్రామస్థులు అభినందిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ కె.మహిపాల్, వార్డు సభ్యులు బాల్ రాజ్,ఎం.రూత్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్, నిర్వాహకులు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు



**కల్హేర్, సెప్టెంబర్ 3: ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండల కేంద్రంలోని బసవేశ్వర చౌక్ వద్ద గురువారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర నరసింహ. వి వివేక్. జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి. సంజీవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రైతులకు రుణమాఫీ, గృహజ్యోతి, రైతు భరోసా వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి పలు ప్రోత్సాహక పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు జరుగుతోందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ , బండారి సాయిలు, మల్లొడ్డి తుకారం, యం. వీరశెట్టి.చీనూరి అనిల్, ఎన్నెం రవీందర్ రెడ్డి. రాజేశ్వర్ గౌడ్.జి రఘువీర్.తదితర సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో రైతాంగానికి తీవ్ర అన్యాయం

- వ్యవసాయం, సాగునీరు, యూరియా, రైతు బీమా రంగాలను నిర్వీర్యం చేశారు ఎమ్మెల్యే మాణిక్ రావు

- షాపుల్లో లేని యూరియా యాపుల్లో ఉంటదా..?





**జహీరాబాద్, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి న్యూస్)**

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల విఫల పాలనలో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు, మాజి డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన 7 రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణం లో నియోజవర్గ రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి అనంతరం లైఫ్ స్టైల్ కాంప్లెక్స్ (మోర్ సూపర్ మార్కెట్) వద్ద వ్యవ సాయం, సాగునీటి రంగం, యూరియా కొరత, రైతు బీమా విధ్వంసంపై రైతు సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే లక్ష్యంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేసిందని, రైతుబంధు, రైతుబీమా, సాగునీటి ప్రాజెక్టులు, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలతో తెలంగాణ రైతాంగానికి అండగా నిలిచిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలు మరింత తీవ్రమయ్యాయని విమర్శించారు. రైతుబంధు సకాలంలో అందకపోవడం, రైతుబీమా అమలులో నిర్లక్ష్యం, సాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం, యూరియా కోసం రైతులు రోజుల తరబడి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేస్తోందని ఎమ్మెల్యే మండి పడ్డారు. రైతుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. రైతు కంట కన్నీరు వస్తే ఆ ప్రభుత్వానికి పతనం తప్పదు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్య లను వెంటనే పరిష్కరిం చాలి. యూరియా కొరతను నివారించి, రైతులకు అవసరమైన ఎరువు లను అందుబాటులోకి తీసుకు రావాలి అని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ రైతుల పక్షానే ఉంటుందని, రైతుల హక్కుల కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ఈ రైతు సదస్సు లో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు,మాజి మున్సిపల్ చైర్మన్ లు అల్లాడి నర్సింలు, తంజిం, పాక్స్ చైర్మన్ స్రవంతి అరవింద్ రెడ్డి, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, జహీరాబాద్ & కోహీర్ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ లు, మాజి మండలపార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్ ,నరసింహ రెడ్డి, కలిమ్, రైతులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతి నిధులు, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభివృద్ధిని చూసి బీజేపీ, బీఆర్ఎస్‌కు భయం..

- వెయ్యి రోజుల పాలనపై ప్రజల్లోకి వెళ్లే ధైర్యం కాంగ్రెస్‌కే ఉంది.

- కొండాపూర్ లో భారీ బైక్ ర్యాలీ.- టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి.



**కొండాపూర్ ప్రజా జ్యోతి**

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ సీఎం ఆదేశాల మేరకు కొండాపూర్ మండలంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతోందని నిర్మల జగ్గారెడ్డి అన్నారు. వెయ్యి రోజుల పాలనలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నేరుగా ప్రజల్లోకి వస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆమె విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలను పట్టించుకోని బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణ అభివృద్ధికి ఎంతమేర నిధులు, సహకారం అందించిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజలకు చేసిన పనులను చెప్పుకునే ధైర్యం కాంగ్రెస్ పార్టీకి ఉందని, గత ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలు ఇప్పటికే గమనించారని నిర్మల జగ్గారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ జెండాలతో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొని "కాంగ్రెస్ అభివృద్ధిప్రజల సంక్షేమమే లక్ష్యం" అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, పార్టీ మండల జనరల్ సెక్రెటరీ నర్సింలు, సొసైటీ చైర్మన్లు శ్రీకాంత్ రెడ్డి, మాణిక్ రెడ్డి.యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అశోక్, సర్పంచులు రామచంద్ర రెడ్డి ,అనిల్, మల్కాపూర్ ఉపసర్పంచ్ ప్రవీణ్ మాజీ సర్పంచ్ వెంకటేశం గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# విషపూరితమైన సింథటిక్ కలర్ తో కూడిన తీపి పీచు మిఠాయి

- దర్జాగా జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాల్లో అమ్ముతున్నారు పట్టించుకునే నాధుడే లేడు
- జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పి.రాములు నేత

**జహీరాబాద్, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి న్యూస్)**



ఉత్తరప్రదేశ్ కు చెందిన కొంతమంది యువకులు భయంకరమైనటువంటి సింథటిక్ కలర్స్ ను వినియోగించి పీచు మిఠాయిని తయారుచేసి జహీరాబాద్ పట్టణంలో వీధులలో తిరిగాడుతూ అమ్ముతున్నారు. వీరు ప్రజలు గుమ్మి గుడిన చోట ప్రభుత్వ ఆసుపత్రులలో బస్టాండ్లలో తిరుగాడుతూ అమ్ముతున్నారు. ఒకవేళ ఈ పీచు మిఠాయి తింటే చిన్నపిల్లకు అనేక రకాల భయంకర మైన వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నా యని వివిధ రాష్ట్రాలలో వీటి అమ్మకాలను నిలిపి వేసినారు. అక్కడి ప్రభుత్వాలు అయి నప్పటికిని మన జహీరాబాద్ ప్రాంతంలో ఎలాంటి భయం లేకుండా ఇలాంటి తినిబండ రాలను అమ్ముతుంటే పట్టించుకునే నాథుడే లేడు ఆహార భద్రత అధికారులు చూసిచూడ నట్లు వ్యవహరించడంతో ఇలాంటి తినిబండరాలు అనేక రూపాలలో జహీరాబాద్ ప్రాంతంలో అమ్ముతున్నారు. చౌకగా వచ్చే రంగులతో ఇలాంటి వస్తువులు తయారుచేసి అమ్మడం తో ప్రజలకు అనేక రకాల వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున ఇలాంటి వ్యక్తులు ఎక్కడైనా కనిపించినా పోలీసు అధికారులకు గానీ మున్సిపల్ సిబ్బందికి గాని లేదా ఆర భద్రత అధికారు లకు గాని ఫిర్యాదు చేసి ఇలాంటి వస్తువులను అమ్మే వాళ్లను అమ్మ కుండా అడ్డుకొని ప్రజల ఆరోగ్యా లను కాపాడ డానికి ప్రతి ఒక్కరూ ముందుకురావా లని జాగో తెలంగాణ తరపునుండి పిలుపు నిస్తున్నాను.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- జిన్నారంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు..

బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు



**జిన్నారం(ప్రజాజ్యోతి)**



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1,000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా జిన్నారం మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతుల సమస్యలను పట్టించుకోకుండా అనేక హామీలు ఇచ్చి అమలు చేయడంలో విఫలమైన కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఇప్పుడు రైతుల సమస్యలపై మహాధర్నాల పేరుతో రాజకీయాలు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై ప్రజలు ఇప్పటికీ ప్రశ్నిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, సన్నవడ్లకు రూ.500 బోనస్, ఆసరా పెన్షన్లు, రైతుబీమా, మహిళలకు పావలా వడ్డీ వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వ్యవసాయ రంగానికి అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. రైతు సంక్షేమం, ప్రజా సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని స్పష్టం చేశారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులకు జరిగిన అన్యాయాలను ప్రజలు మరచిపోలేదని, రైతుల కోసం ఏం చేశారో కేసీఆర్, కేటీఆర్ ముందుగా ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి బీఆర్ఎస్ రాజకీయాలను ఎండగడతామని తెలిపారు.కార్యక్రమంలో ఓఎస్‌డీ ఇన్‌చార్జి రవిపాల్, కౌన్సిలర్ లు పర్వతాలు యాదవ్, దినా ప్రవీణ్,మనసా రఘు, ప్రవీణ్ నాయక్, గంగు రమేష్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హత్నూర లో కొర్వి కృష్ణస్వామి జయంతి వేడుకలు

**హత్నూర 3 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి)**

ముదిరాజ్ ముద్దుబిడ్డ, హైదరాబాద్ మాజీ మేయర్ స్వర్గీయ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి సందర్భంగా హత్నూర మండల ముదిరాజ్ కమిటీ ఆధ్వర్యంలో రేపు అనగా సెప్టెంబర్ 04,శుక్రవారం రోజున ఘనంగా జయంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఉదయం 10:00 గంటలకు దౌల్తాబాద్ కసాల చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది.అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద కృష్ణస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుంది.తదుపరి ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు ముదిరాజ్ బంధువులందరికీ భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగింది.కావున హత్నూర మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘలా పెద్దలు చొరవ తీసుకొని ముదిరాజ్ బంధువులందరూ పెద్ద ఎత్తున పాల్గొని,కృష్ణస్వామి జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ సమాచార కార్యక్రమంలో కోరమండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రీ కృష్ణ ఎంపిటిసిల ఫోరమ్ హత్నూర మండల్ మాజీ అధ్యక్షులు తలారి రాజేందర్ దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ కొన్యల వెంకటేశం మాజీ ఎంపీటీసీ కొన్నాళ్ల సతీష్ అంబటి అర్జున్ శివరాజ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు..

## - ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తప్పవు..

## - కొండాపూర్ జర్నలిస్టుల హెచ్చరిక

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, వాస్తవాలను ప్రజలకు తెలియజేసే జర్నలిస్టుల పట్ల ఎవరైనా అసభ్యకరంగా మాట్లాడినా, బెదిరింపులకు పాల్పడినా, విధులకు ఆటంకం కలిగించినా ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని కొండాపూర్ మండల జర్నలిస్టులు గురువారం హెచ్చరించారు.గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వార్తల రూపంలో ప్రజల దృష్టికి తీసుకెళ్లడం జర్నలిస్టుల బాధ్యత అని, సమస్యలపై వార్తలు రాసినంత మాత్రాన వ్యక్తిగతంగా దూషించడం, అసభ్య పదజాలంతో మాట్లాడటం, బెదిరింపులకు పాల్పడటం సరికాదన్నారు.అధికారంలో ఉన్నా.. రాజకీయ నాయకుడైనా.. ప్రజాప్రతినిధైనా.. ఎవరైనా సరే జర్నలిస్టుల గౌరవాన్ని కించపరిచేలా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు, అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.ప్రజా సమస్యలను ప్రశ్నించే జర్నలిస్టులను భయపెట్టాలని చూస్తే అది ప్రజాస్వామ్యాన్ని అణచివేయడమే అవుతుందని అన్నారు. వాస్తవాలను రాస్తున్న జర్నలిస్టులపై ఒత్తిళ్లు, బెదిరింపులు తీసుకురావడం మానుకోవాలని సూచించారు.జర్నలిస్టుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని కొండాపూర్ జర్నలిస్టులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ రమేష్, సూర్య రిపోర్టర్ రాజు, ప్రజావాణి రిపోర్టర్ అనంత్ ,సాక్షి రిపోర్టర్ నరసింహులు, నవతెలంగాణ రిపోర్టర్ అనిల్, జ్ఞాన తెలంగాణ రిపోర్టర్ శ్యామ్, నమస్తే తెలంగాణ రిపోర్టర్ శేఖర్, ప్రజా జ్యోతి రిపోర్టర్ శేఖర్, విజయ క్రాంతి రిపోర్టర్ ప్రవీణ్ కుమార్, మన తెలంగాణ రిపోర్టర్ మహేష్, జనం సాక్షి రిపోర్టర్ బాలయ్య, ఆంధ్రప్రభ రిపోర్టర్ మానేయ, కే న్యూస్ రిపోర్టర్ మన్సూర్ ,మనం రిపోర్టర్ నర్సింలు, తెలుగు జ్యోతి రిపోర్టర్ ప్రేమానందం,లు డిమాండ్ చేశారు.

# 6న మానవ హక్కు సంస్థ ఆధ్వర్యంలో విద్యా హక్కుపై అవగాహన సదస్సు

- సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సదస్సుకు సంస్థ చైర్మన్ నవోదయ సిద్దార్థ రాక

- సదస్సును జయప్రదం చేయాలని పిలుపు

**సంగారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి:**



విద్యా వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలు, విద్యా హక్కు చట్టంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో మానవ హక్కు సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 6న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గె బాబు, ఉపాధ్యక్షులు టి. కుమార్ తెలిపారు. వారు విలేకరులతో మాట్లాడుతూ..సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డులో జైత్ర ఆసుపత్రి పైన ఉన్న పూలే మార్ట్, మహిళా ప్రాంగణంలో ఈ సదస్సు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థ, విద్యా హక్కు చట్టం, విద్యార్థులు, ఉపాధ్యాయుల హక్కులు, విద్యారంగంలో ఎదురవుతున్న సమస్యలపై సదస్సులో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ చైర్మన్, ప్రొఫెసర్ నవోదయ సిద్దార్థ, సంస్థ సలహాదారులు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు వెంకట్ దాస్, వెంకట రమణ, మొయినుద్దీన్, రమేష్, మోహన్, విజయ్, అన్వర్ ఖాన్, స్వామిదాస్, హైకోర్టు న్యాయవాది పుట్ట పద్మారావులతో పాటు ప్రముఖ విద్యావేత్తలు హాజరుకానున్నట్లు తెలిపారు. విద్యా హక్కులపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న ఈ సదస్సును జయప్రదం చేయడానికి సంస్థ బాద్యులు, ప్రజాస్వామ్య ఉపాధ్యాయులందరూ, ప్రజాస్వామ్య ఉపాధ్యాయుల ంఘం బాద్యులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సంస్థ రాష్ట్ర కార్యదర్శులు ఎన్. ఆనంద్, దత్తా రెడ్డి, డాక్టర్ బాబు రావు, డాక్టర్ డి. ఓంప్రకాష్, గాలి రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

## - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..

## - దువ్వగుంటలో ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన..



**జిన్నారం(ప్రజాజ్యోతి)**



నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని దువ్వగుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి దేవాలయంలో గురువారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సుష్మా గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, అమీన్ పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి,.సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, సురేందర్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ మల్లేష్, ఆయా వార్డుల కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను తగ్గిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

## - విద్యార్థులకు ప్లాస్టిక్ నివారణపై అవగాహన





**పటాన్‌చెరు(ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 3:**

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కామధేను ఫౌండేషన్ ప్రతినిధి పట్లోళ్ల చంద్రశేఖర్ సూచించారు. పటాన్‌చెరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం కామధేను ఫౌండేషన్, పటాన్‌చెరు కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 'ప్లాస్టిక్ నివారణపర్యావరణ పరిరక్షణ' అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. కృష్ణమోహన్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పద్మావతి, రవీందర్, కామధేను ఫౌండేషన్ అధ్యక్షుడు పి. వెంకటేష్, కార్యదర్శి అరవింద్, ముఖ్యవక్త పట్లోళ్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణంతో పాటు మానవ ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఉంటాయని వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను విచ్చలవిడిగా పడవేయకుండా, సాధ్యమైనంత మేర ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని విద్యార్థులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారి రవీందర్ ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, వ్యర్థాలను బాధ్యతాయుతంగా నిర్వహించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలను వివరించారు. పద్మావతి మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు బదులుగా పర్యావరణహితమైన మట్టి విగ్రహాలను వినియోగించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపుపై ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, విద్యార్థులు తమ కుటుంబాలు, సమాజంలోనూ చైతన్యం తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో  ఉపాధ్యాయులు మోహన్, సుధారాణి, నరసింహులు, జైపాల్, ధనరాజు, రూప్‌సింగ్, రాధ, పద్మజ, మాధవి, నాగరత్నమాల, సుధాకర్‌రెడ్డి, ఎస్. సత్తయ్య, రఘుపతి, భూమయ్య, కవితతో పాటు రిటైర్డ్ ఉపాధ్యాయుడు బసవంతరావు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# నేరాల నియంత్రణకు నిఘా నేత్రాలు

## - బొల్లారం పీఎస్ పరిధిలో 100 సీసీటీవీ కెమెరాల ఏర్పాటు

## - ప్రజల భద్రతకు కెమెరాలు కీలకం: డీసీపీ సీహెచ్ శ్రీనివాస్





**జిన్నారం(ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 03:**

నేరాల నియంత్రణతో పాటు ప్రజల భద్రతను మరింత పటిష్టం చేసేందుకు పోలీస్ శాఖ చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఐడీఏ బొల్లారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన 100 సీసీటీవీ కెమెరాలు నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నాయి. శేరిలింగంపల్లి జోన్ డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ ఐపీఎస్ గురువారం వీటిని ప్రారంభించారు. రామచంద్రాపురం ఏసీపీ శ్రీనివాస్‌తో కలిసి కెమెరాల పనితీరును పరిశీలించారు.

### నేరాల ఛేదనలో కీలకం

ఈ సందర్భంగా డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, నిందితులను గుర్తించడంలో సీసీటీవీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు తదితర ఘటనలకు సంబంధించిన కేసుల దర్యాప్తులో కెమెరాల ద్వారా లభించే దృశ్యాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. నేరాలను అరికట్టేందుకు ప్రజలు కూడా తమ నివాసాలు, వ్యాపార సంస్థలు, ప్రధాన కూడళ్ల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

### కెమెరాలతో నేరాలకు అడ్డుకట్ట

పోలీస్‌స్టేషన్ ల పరిధిలో విస్తృతంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాల నియంత్రణకు మంచి ఫలితాలు వస్తున్నాయని డీసీపీ పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడం, నేరం జరిగిన తర్వాత నిందితులను పట్టుకోవడం, కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంలో నిఘా కెమెరాలు దోహదపడుతున్నాయని వివరించారు.

### సహకరించిన వారికి సన్మానం

బొల్లారం పోలీస్‌స్టేషన్ పరిధిలో 100 సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఖాజీపల్లి మున్సిపల్ చైర్మన్, ఎన్ వి ఆర్ పాఠశాల, జాయ్ ఇంటర్నేషనల్ పాఠశాల, పీబీఆర్ ఆసుపత్రి, మైత్రి డెవలపర్స్, ఐటీసీ పరిశ్రమ, జెనెక్స్ పరిశ్రమ, ఆర్‌ఆర్‌కే హబ్ ప్రతినిధులను పోలీస్ సిబ్బంది ఈ సందర్భంగా సత్కరించారు. కార్యక్రమంలో ఖాజీపల్లి సీనియర్ నాయకులు గద్దె నర్సింహా, ఎస్ఐ అక్షిత, బొల్లారం ఇండస్ట్రీస్ అధ్యక్షుడు ఆనంద్‌రావు, ప్రధాన కార్యదర్శి రాయుడు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ అందించేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలి

## - శిక్షణలకు అర్హులైన యువతను గుర్తించాలి - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:-**
జిల్లాలోని గ్రామీణ యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేలా వారి అవసరాలకు అనుగుణమైన నైపుణ్య శిక్షణలను గుర్తించి, వివిధ శాఖలు ఎస్‌బీఐ ఆర్‌ఎస్ఈటీఐతో సమన్వయంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. వివిధ శిక్షణా కార్యక్రమాలకు అర్హులైన యువతీ యువకులను గుర్తించి, వారికి ఎస్‌బీఐ ఆర్‌ఎస్ఈటీఐలో శిక్షణ అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గురువారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో ఎస్‌బీఐ ఆర్‌ఎస్ఈటీఐ, వివిధ శాఖల అధికారులతో కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు.జిల్లాలోని గ్రామీణ యువతకు అందుబాటులో ఉన్న ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన నైపుణ్య శిక్షణలను గుర్తించాలని సూచించారు. శిక్షణా కార్యక్రమాల్లో పునరావృతం లేకుండా వివిధ శాఖల కార్యక్రమాలను ఎస్‌బీఐ ఆర్‌ఎస్ఈటీఐతో సమన్వయం చేసుకుని సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి ప్రాధాన్యతలకు అనుగుణంగా ఆర్‌ఎస్ఈటీఐ వార్షిక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్‌బీఐ ఆర్‌ఎస్ఈటీఐ డైరెక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, 18 నుంచి 50 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులకు జిల్లాలో సుమారు 70 రకాల వివిధ కోర్సుల్లో నైపుణ్య



శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు. వివిధ శాఖలకు సంబంధించి ఆర్‌ఎస్ఈటీఐలో అందిస్తున్న శిక్షణా కోర్సుల వివరాలను ఆయా శాఖల అధికారులకు వివరించారు.జిల్లాలోని వివిధ శాఖలు, ఎస్‌బీఐ ఆర్‌ఎస్ఈటీఐ సమన్వయంతో మరిన్ని శిక్షణా కార్యక్రమాలను నిర్వహించే అంశంపై సమావేశంలో చర్చించారు. ఆయా శాఖల పరిధిలో శిక్షణ అవసరమున్న యువతను గుర్తించడం, వారికి తగిన కోర్సులను ఎంపిక చేయడం, శిక్షణ అనంతరం ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేలా చర్యలు చేపట్టడంపై అధికారుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు.ఈ సమావేశంలో డీఆర్‌డీఓ జ్యోతి, జెడ్పీ సీఈఓ జానకి రెడ్డి, ఎల్‌డీఎం సుధీర్ కుమార్, జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి, ఐటీఐ ప్రిన్సిపల్ తిరుపతి రెడ్డి, ఏటీఓ కలీం బేగ్, పశుసంవర్ధక శాఖ జేడీ వసంతకుమారి, డీఐసీ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈలు పాషా, విజయలక్ష్మి, ఎస్‌బీఐ ఆర్‌ఎస్ఈటీఐ ఫ్యాకల్టీ నర్సింలు తదితరులతో పాటు సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనార్టీ సంక్షేమ, వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

---

# సంగారెడ్డి నియోజకవర్గం లో కాంగ్రెస్ నాయకుల భారీ బైక్ ర్యాలీ

- కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులు పూర్తిచేసుకున్న సదర్భంగా కంది, కొండాపూర్, సంగారెడ్డి పట్టణం లో జెండా ఊపి బైక్ ర్యాలీ లో పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి
- మ్యానిఫెస్టో లో లేని సంక్షేమ పథకాలు సైతం అమలుచేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం
- పార్టీలకతీతంగా పేదలందరికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయి

-డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి (ప్రజా జ్యోతి)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 1000 రోజులు పూర్తయిన సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గం లో కాంగ్రెస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కంది, కొండాపూర్ మండల కేంద్రాల్లో, సంగారెడ్డి పట్టణం లో డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.సంగారెడ్డి పట్టణం లో రామ్ మందిర్ నుండి ప్రారంభమైన ర్యాలీ భవానీ మందిర్, నల్సాబ్ గడ్డ, రుక్మిణి థియేటర్, శాంతి నగర్ ల మీదుగా రాజంపేట, ఇందిరా నగర్, తార డిగ్రీ కాలేజ్, బైపాస్ రోడ్డు మీదుగా ఐబీ నెహ్రూ జంక్షన్ దాకా కొనసాగింది. ర్యాలీ పూర్తయిన అనంతరం ఐబీ జంక్షన్ వద్ద మాజీ ప్రధానులు నెహ్రూ, రాజీవ్ గాంధీ ల విగ్రహాలకు నిర్మలా జగ్గారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ దేశం లో ఎక్కడా లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టిందని



అంతేకాకుండా కోటికి పైగా రేషన్ కార్డులు అందించదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మూడేళ్ల కాలం లో మహిళ సంఖేమమే ధ్యేయంగా మహిళ కోసం ఉచిత బస్సు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. గత ప్రభుత్వం లో డబుల్ బెడ్ రూమ్ పథకం నామ్ కే వాస్తే గా సాగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని ఆనందం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మ ఛైర్మెన్ ప్రభు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్, జార్జ్,మున్సిపల్ వైస్ ఛైర్మన్ షఫీ హఫీజ్,నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మహేష్,కంది సర్పంచ్ శ్రీరామ్, రమేష్, భూమేష్, ఫయాజ్, అన్వర్, సురేష్, కిరణ్, వంశీ,రవీందర్ నాయక్, శ్రీశైలం, ప్రశాంత్, రాజు గౌడ్, హరీష్, తాహెర్, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతపై కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే యం.భూపాల్ రెడ్డి ఆగ్రహం





**కల్హేర్. 3.సెప్టెంబర్. ప్రజా జ్యోతి.**

కల్హే ర్ /నిజాంపేట్: కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన ఏడు రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా జాతీయ రహదారి కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో రైతు సదస్సు, వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు సకాలంలో రైతుబంధు అందకపోవడం, రైతుబీమా అమలులో నిర్లక్ష్యం, సాగునీటి ప్రాజెక్టులపై శ్రద్ధ లేకపోవడం, ఎరువుల కొరత వంటి సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ముఖ్యంగా యూరియా కోసం రైతులు రోజుల తరబడి క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.

" షాపుల్లో లేని యూరియా.. యాపుల్లో ఉంటదా?" అంటూ ప్రభుత్వ తీరుపై ఆయన మండిపడ్డారు. రైతుల సమస్యలపై స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. యూరియా కొరతను వెంటనే నివారించి, ఎరువులను అందుబాటులోకి తీసుకురావాలని, సాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యాన్ని వీడాలని, రైతుబీమాను పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని భూపాల్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంఈఓలకు జారీ చేసిన షోకాజ్ నోటీసులను ఉపసంహరించుకోవాలి

## - పీఆర్టీయూ నారాయణఖేడ్ రూరల్ అధ్యక్షుడు శివరాం నాయక్

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 3, ప్రజాజ్యోతి:**



నారాయణఖేడ్, మానూర్, నాగల్‌గిద్ద మండల విద్యాధికారులకు జారీ చేసిన షోకాజ్ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని పీఆర్టీయూ నారాయణఖేడ్ రూరల్ అధ్యక్షుడు శివరాం నాయక్ డిమాండ్ చేశారు. గురువారం మండల వనరుల కేంద్రం వద్ద పీఆర్టీయూ నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శివరాం నాయక్ మాట్లాడుతూ.. ఆగస్టు 28న జరిగిన పీఆర్టీయూ సమావేశంలో పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించి, వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం విద్యాధికారులకు వినతిపత్రాలు కూడా అందజేసినట్లు తెలిపారు. అయితే, యూటీఎఫ్ నాయకులు విరాళం ఇవ్వలేదనే కారణంతో కక్షపూరితంగా వ్యవహరిస్తూ అధికారులపై నిరాధార ఆరోపణలు చేశారని ఆయన ఆరోపించారు. పీఆర్టీయూ సంఘం ఎన్నికల్లో విద్యాధికారులు పాల్గొన్నారని జిల్లా విద్యాధికారిపై ఒత్తిడి తీసుకొచ్చి నారాయణఖేడ్, మానూర్, నాగల్‌గిద్ద మండల విద్యాధికారులకు షోకాజ్ నోటీసులు ఇప్పించారని అన్నారు. ఎంఈఓలకు జారీ చేసిన షోకాజ్ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజు, ఎల్. వంశీకృష్ణ, ఎస్. రమేష్, జి. గోవర్ధన్, జగన్ మోహన్, బి. సర్దార్, గణపతి హనుమాన్లు, ఎం. మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజేత హైస్కూల్లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 3, ప్రజాజ్యోతి:** నారాయణఖేడ్ పట్టణంలోని విజేత హైస్కూల్లో ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడి జీవితంలోని విలువలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ధర్మం, సత్యం, క్రమశిక్షణ, మంచితనం వంటి విలువలను అలవర్చుకోవాలని తెలిపారు. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

